# జాతకం

# సొంతిల్లు కట్టుకోగలనా?

పుట్టిన తేది- 11-09-88. సమయం- 12.50ని॥. నేను టి.టి.ఐ (ఇ.ఎల్), బి.ఏ పూర్తిచేశాను. నాకు ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుందా? నేను ఏ రంగంలో స్థిరపడతాను తెలియజేయగలరు.

- రఘునాథ్, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా

మీది వృశ్చిక లగ్నం, ధనుస్సు రాశి, మీకు 2011 నవంబర్ తరువాత బాగుంది. ఈలోగా కెంపు, పుష్యరాగం కలిసి ఉన్న... సుమారు రెండు సెంట్ల రత్నాన్ని కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి. వాయువ్యం పనికిరాదు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు తక్కువ... ప్రైవేటుగానే స్థిరపడతారు.

★★★

జూన్ 12, 1972వ సంవత్సరంలో ఉదయం గం॥ 7.30 ని॥లకు పుట్టాను. జీవితంలో స్థిరత్వం లేదు. నేను ఎలాంటి వ్యాపారం చేస్తే మంచిది. ధరించాల్సిన రత్నం గురించి చెప్పండి.

- రమేష్, తిరుపతి

మీది మిథునరాశి, మిథున లగ్నం, మీరు డైమండ్ 11 సెంట్లు ఎడమచేతి మధ్యవేలికి ధరించండి. మీరు ఈశాన్య ద్వారం ఉన్న ఇంట్లో ఉండకూడదు. గురువారం దేవాలయాన్ని సందర్శించండి.

★★★

నా పుట్టినతేది 08-02-69. సమయం 7-15 ని॥ నేను గత 18 సంవత్సరాలుగా ఆర్థిక పరిస్థితి బాగోలేక బాధపడుతున్నాను. ఏ రత్నం ధరిస్తే మంచిదో తెలియజేయగలరు.

- ఈశ్వర్, కాకినాడ

మీది స్వాతి నక్షత్రం. ఏలిన్నాటి శని నడుస్తున్నది. దక్షిణ ద్వారం పనికిరాదు. కుడిచేతి చూపుడు వేలికి పుష్యరాగం 1 క్యారెట్ ధరించాలి.

★★★

నేను సొంతిల్లు ఎప్పుడు కట్టుకుంటానో చెప్పండి. ఏ దిశ బాగుంటుంది. నా పుట్టిన తేది 01-02-56.

- భైరవాడ రాధిక, కర్నూలు

మీరు పుట్టిన సమయం సరిగ్గా ఇవ్వలేదు. మీరు హస్త 3వ పాదం, కన్యారాశి, మకరలగ్నంలో పుట్టారు. మీకు పశ్చిమం, ఉత్తరం అనుకూల దిశలు. దక్షిణద్వారాన్ని వదిలేయండి.

★★★

నేను 13-12-86వ తేదీన ఉదయం 11-40 ని॥ లకు పుట్టాను. నాకు వివాహం ఎప్పుడు జరుగుతుందో చెప్పండి. ఉద్యోగం కూడా వచ్చే సమయం చెప్పగలరు. మంచి పరిష్కారాలను తెలియజేయండి.

- రవి ప్రకాష్, వరంగల్

మీది భరణి 4వ పాదం, కుంభలగ్నం. కుజ/బుధ దశ నడుస్తోంది. 2011 అక్టోబర్ దాటాక మంచి సమయం. ఆగ్నేయ దిశ మీకు మంచిది. నీలం+పచ్చ కలిపి చేతి మధ్యవేలికి ధరించాలి. ప్రతి శనివారం దేవాలయ సందర్శన చేయడం మంచిది.

★★★

గుంటూరులో తేదీ 26-09-42న రాత్రి 10-30 ని॥ లకు జన్మించాను. ఈనాటి నుండి తుదిశ్వాస వరకు నా భవిష్యత్తు, ఆర్థికంగా ఎలా ఉండబోతోందో తెలుపగలరు. నాకు సొంతింటి యోగం ఉన్నదా? దయచేసి చెప్పగలరు.

- రంగనాథశాస్త్రి, గుంటూరు

మీది వృషభ లగ్నం, అశ్వినీ నక్షత్రం, 2వ పాదం. ప్రస్తుతం గురు/శని దశ నడుస్తున్నది. మీకు ఇక ముందు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది ఉండదు. జీవిత చరమాంకంలో జన్మస్థల నివాసయోగం ఉన్నది. శని మీ లగ్నానికి బాధకుడే కాక యోగ కారకుడు కూడా. మీకు పడమర ముఖం గాని, కాకి నీలం గాని పడవు. మీరు పచ్చ 2 రెండు క్యారెట్లు కుడిచేతి చిటికెన వేలికి ధరించి ప్రతి శనివారం నవగ్రహ దేవాలయ సందర్శన చేస్తే... చాలా మంచి ఫలితాలు పొందగలరు. మీకు పట్టుదల జాస్తి, కొంచెం పట్టువిడుపు అవసరం. అది అలవర్చుకోండి.

★★★

నా పుట్టిన తేది: 18-11-1985 ఉదయం 9.48ని॥ పుట్టాను. ఉద్యోగం ఇంకా లేదు. ఉద్యోగం, ఎప్పుడు వస్తుంది.

- విఘ్నేష్ కుమార్, పాలకొల్లు

2006 నుంచి 2010 దాకా దాదాపు చాలా ఇబ్బందులు పడ్డారు. మీ విల్‌పవర్‌తో ఎలాగో నెట్టుకొస్తున్నారు. అయినా లోపల అభద్రతా భావం ఎక్కువగా వుంది. మీరు ముత్యం, ఎమరాల్డ్ పచ్చ ధరించటం, ఉత్తర గుమ్మం లో వుండటం కనిపిస్తుంది. అందుకే వాటిని విస్మరించి ముఖ్యమైన పరిహారాలు పాటించినట్లయితే శుభకరం.

*పరిహారాలు:*

1. పుష్యరాగం - కుడిచేతి చూపుడు వ్రేలికి
2. రూబీ - కుడిచేతి రింగ్‌ఫింగర్‌కి రెండు క్యారెట్లు పైన
3. తూర్పు ముఖం కలిగిన ఇల్లు
4. సత్యనారాయణ స్వామి దేవాలయ సందర్శన 17 బుధవారాలు
5. దుర్గాదేవి గుడిలో బుధవారం కుంకుమ పూజ (5 వారాలు)

★★★

నా పుట్టిన తేది: 06-09-1985 సాయంత్రం 6.00 గంటల నుండి 8 గంటల మధ్య (సరిగా తెలియదు) నా భవిష్యత్ ఎలా ఉంటుంది. నాకు ఏఏ రంగాలు అనుకూలంగా ఉంటాయి. చేయాల్సినవి, ఏంటి చేయకూడనవి ఏంటో తగిన సలహాలు వివరంగా తెలియజేయండి.

- చంద్రశేఖర్, మెట్‌పల్లి

1. 2011-2012 ఫిబ్రవరి దాకా అంతగా బాగాలేదు. కనుక జాగ్రత్త అవసరం.
2. భవిష్యత్తు బాగానే వుందనిపిస్తున్నది
3. అయితే మీరు పాటించాల్సినవి ఉన్నాయి ముఖ్యంగా...

1. ప్రతి ఆదివారం దేవాలయ సందర్శన అవసరం
2. రవికి జపం, దానాలు చెయ్యాల్సి ఉంది
3. కుడి చేతి మధ్యవ్రేలికి ఇంద్రనీలము వెంటనే ధరించాల్సిన అవసరం ఉంది.



డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ......................
పుట్టిన వూరు (మండలం) : ..............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com